# సమర్పణ యొక్క గుహ్యా అర్థం ...... 14-5-70

ఈరోజు వతనం నుండి ఒక బహుమతి తీసుకువచ్చారు. ఏ బహుమతి తీసుకువచ్చారో చెప్పండి? అవ్యక్త రూపంలో బహుమతి కూడా అవ్యక్తంగా ఉంటుంది కదా! ఈరోజు వతనం నుండి దర్పణం తీసుకువచ్చారు. దర్పణం ఎందుకు తెచ్చారు? మీరందరు ఏ విశేష ప్రోగ్రామ్ కోసం వచ్చారు? సమర్పణ చేయడానికి వచ్చారా లేక సంపూర్ణం అవ్వడానికి వచ్చారా? వతనం నుండి దర్పణం ఎందువలన తెచ్చారంటే అందరి అర్పణమయ ముఖం చూసుకోవడానికి మరియు చూపించడానికి. సమర్పణ అయిపోయారా? అందరు అయిపోయారా? ఈ సభలో మేము సమర్పణ అయిపోయాము అని ఎవరు భావిస్తున్నారు? సమర్పణ అని దేనిని అంటారు? దేహాభిమానంతో సమర్పణ అయిపోయారు. సమర్పణ లేదా సంపూర్ణ అర్పణ అయ్యారా? అయ్యారో, లేదో చెప్పండి. దేహాభిమానంతో సంపూర్ణ అర్పణ అయిపోయారా? దీనిలో అవును అని ఎందుకు అంటున్నారు? స్వభావాలు అర్పణ అయ్యాయా? (దీనిలో పురుషార్థం చేస్తున్నాము అని చెప్పారు) స్వభావాల అర్పణ యొక్క సమారోహం ఎప్పుడు చేస్తారా? మీరు కన్యల సమర్పణా సమారోహం జరుపుకునేటందుకు వచ్చారు కదా. కానీ బాప్‌దాదా స్వభావాల సమర్పణా సమారోహం జరపాలనుకుంటున్నారు. అది ఎప్పుడు జరుపుకుంటారు? అందుకే దర్పణం తీసుకువచ్చాను అని చెప్పాను. ఆ దర్పణంలో మూడు విషయాలు చూస్తున్నారు. 1. స్వభావాల సమర్పణ 2. దేహాభిమానం యొక్క సమర్పణ 3. సంబంధాల యొక్క సమర్పణ. దేహం అంటే కర్మేంద్రియాల తగుల్పాటు యొక్క సమర్పణ. మూడు విషయాలను దర్పణంలో చూస్తున్నారు. ఎప్పుడైతే స్వభావాల సమర్పణా సమారోహం అవుతుందో అప్పుడే సంపూర్ణమూర్తి యొక్క సాక్షాత్కారం అవుతుంది మరియు కట్నం ఏమి లభిస్తుంది? ఎప్పుడైతే సంపూర్ణ సౌభాగ్యం లభిస్తుందో అప్పుడు శ్రేష్టభాగ్యం యొక్క కట్నం స్వతహాగానే లభిస్తుంది. మీ యొక్క సౌభాగ్యాన్ని స్థిరంగా ఉంచుకుంటే భాగ్యం కూడా స్థిరంగా ఉంటుంది. సౌభాగ్యం అంటారు కదా! సదా సౌభాగ్యం అంటే సదా భాగ్యం. కనుక ఎంత సౌభాగ్యవంతులుగా ఉంటారో అంత శ్రేష్టభాగ్యవంతులుగా ఉంటారు. సౌభాగ్యానికి గుర్తు - బిందువు (తిలకం). ఎవరైతే సదా సౌభాగ్యవంతులుగా ఉంటారో వారికి బిందురూపస్థితి స్థిరంగా ఉంటుంది. బిందురూపస్థితి సదా ఉన్నవారే సౌభాగ్యవంతులు. మీ సౌభాగ్యం ద్వారా భాగ్యాన్ని చూసుకోండి. ఎంత సౌభాగ్యమో అంత భాగ్యం. అవినాశి సౌభాగ్యం ఉంటే అవినాశి భాగ్యం ఉంటుంది. 1. సదా మీ సౌభాగ్యాన్ని స్థిరంగా ఉంచుకునేటందుకు నాలుగు విషయాలు స్మృతిలో ఉంచుకోవాలి. ఆ నాలుగు విషయాలు ఏమిటి? నాలుగు విషయాలలో ఒక విషయం అయినా చెప్పండి. స్థూల కట్నం తీసుకుని వచ్చారు కదా అలాగే ఏ పురుషార్థం యొక్క కట్నం కావాలి? ఏ నాలుగు విషయాలు ఉండాలి? 1. సదా జీవితం యొక్క ఉద్దేశ్యం ఎదురుగా ఉండాలి. 2. బాప్‌దాదా యొక్క ఆదేశం 3. సందేశం 4. స్వదేశం. జీవితం యొక్క ఉద్దేశ్యం ఎదురుగా ఉంచుకోవటం ద్వారా పురుషార్థం తీవ్రంగా


Created by Universal Document Converter

జరుగుతుంది మరియు బాప్‌దాదా యొక్క అదేశాన్ని స్మృతిలో ఉంచుకుని పురుషార్థం చేయటం ద్వారా పురుషార్థంలో కూడా సఫలత లభిస్తుంది, అందరికీ సందేశం ఇచ్చే సేవ చేయాలి మరియు స్వదేశం అంటే ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి అనే స్మృతి ఉంచుకోవాలి. ఇప్పుడు తిరిగి వెళ్ళే సమయం, సమయం సమీపంగా వచ్చింది. ఈ నాలుగు విషయాలలో ఏ విషయం అయినా లోపం ఉంది అంటే వారి పేరే బలహీన పురుషార్థి. లోపాన్ని తొలగించుకునేటందుకు ఈ నాలుగు విషయాలను ఎదురుగా ఉంచుకోండి. బాప్‌దాదా పిల్లలకు ఈరోజు ఒక క్రొత్త బిరుదు (టైటిల్) ఇస్తున్నారు. లా మేకర్స్ (నియమ రూపకర్తలు) వారు పీస్‌మేకర్స్ (శాంతిదూతలు) అనే టైటిల్ ఇస్తారు కానీ ఈరోజు బాప్‌దాదా పిల్లలందరికీ మీరందరు లా మేకర్స్ అనే టైటిల్ ఇస్తున్నారు. సత్యయుగంలో ఏవైతే నియమాలు నడుస్తాయో వాటిని తయారు చేసేవారు మీరే. మేము లా మేకర్స్ అనే స్మృతి ఉండటం ద్వారా ప్రతి అడుగు ఆలోచించి, అర్థం చేసుకుని వేస్తారు. మీరు ఏ అడుగు అయితే వేస్తున్నారో అది నియమంగా తయారవుతుంది. ఎలా అయితే న్యాయమూర్తి యొక్క నిర్ణయం నియమంగా అవుతుంది కదా అలాగే ఇక్కడ కూడా న్యాయమూర్తులు కూర్చున్నారు. మీరు లా మేకర్స్. అందువలన నియమానికి వ్యతిరేకంగా ఏ కార్యం చేయకూడదు. లా మేకర్స్ అయిన మీరు ఏ సంకల్పం చేస్తారో, ఏ అడుగు వేస్తారో మిమ్మల్ని చూసి విశ్వమంతా అనుసరిస్తుంది. మీ ప్రజలందరూ మిమ్మల్ని అనుసరిస్తారు కదా! మిమ్మల్ని మీరు ఈవిధంగా భావించి ప్రతి కర్మ చేయండి. దీనిలో కూడా నెంబరు ఉంటుంది. కానీ అవ్వటానికి అందరు లా మేకర్సే. ఈరోజు బాప్‌దాదా ఈ సభను చూసి సంతోషిస్తున్నారు.

2. ఎంతమంది లా మేకర్స్ ఇక్కడ కలిసారు. ఇలా మిమ్మల్ని మీరు భావించి నడుస్తున్నారా? ఇంత పెద్ద భాధ్యతాదారులుగా భావించి నడిస్తే చిన్న చిన్న విషయాలు స్వతహాగానే సమాప్తి అయిపోతాయి. నేను ఏ కర్మ చేస్తానో నన్ను చూసి అందరు చేస్తారు అనే స్లోగన్ (సూక్తి) కూడా ఉంది కదా! ఈ స్లోగన్ సదా స్మృతి ఉంచుకోవటం ద్వారా అన్ని కార్యాలు సరిగ్గా చేయగలరు. మిమ్మల్ని మీరు ఒంటరిగా భావించకండి. మీ ఒకొక్కరి వెనుక మీ రాజధాని ఉంది. వారు కూడా మిమ్మల్ని చూస్తున్నారు. అందువలనే నేను ఏ కర్మ చేస్తానో నన్ను చూసి అందరు చేస్తారు అనేది స్మృతి ఉండాలి. దీని ద్వారా అందరి స్వభావ సంస్కారాల యొక్క సమర్పణా సమారోహం త్వరగా జరుగుతుంది. ఇప్పుడు ఈ సమారోహాన్ని వేదికపై జరుపుకోవడానికి త్వరగా ఏర్పాట్లు చేయాలి.